క్లుప్తంగా

మేమంతా సిద్ధం ప్రచారయాత్రను విజయవంతం చేయండి

భీమవరం అర్బన్: మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే మేమంతా సిద్ధం ఇంటింటా ప్రచార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు ఆదివారం తెలిపారు. మండలంలో దొంగపిండి నుంచి సాయంత్రం 4 గంటలకు యాత్ర ప్రారంభమై కొత్తపూసలమర్రు, గూట్లపాడు, తోకతిప్ప గ్రామాల మీదుగా లోసరి గ్రామంలో ముగింపు ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్దెత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు సత్కారాలు



విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: వినయం, క్రమశిక్షణ విజయానికి మూలమని విద్యార్థి దశ నుంచి ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ కె ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 84 మంది విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 27 ఏళ్లగా ప్రతిభావంతులను ప్రోత్సహిస్తూ సత్కరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జి బాలకృష్ణంరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవి రమణారావు, ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కెవి మురళీ కృష్ణంరాజు, చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కృష్ణ, పి రామభద్రిరాజు, ఆరసవల్లి సుబ్రమణ్యం, నకుమళ్ల సత్యనారాయణ, గంధం శ్రీదేవీ, ఎస్కె చాన్‌భాషా, కె శిరీష పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం



పాలకోడేరులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గుండె వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పాలకోడేరు: ప్రకృతి అందించిన ఆహారాన్ని సక్రమంగా తీసుకుంటే గుండె జబ్బులు రావని ప్రముఖ వైద్యులు డాక్టర్ బత్తిన వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం పాలకోడేరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విజయవాడ హెల్ప్ లయన్స్ ఆసుపత్రి యాజమాన్యం స్థానిక పీఎంసీ జూనియర్ కళాశాలలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు సుకుమార్, సతీష్, బి వెంకటేశ్వరరావు రోగులను పరీక్షించి, అవసరమైన సూచనలు అందించారు. ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. భీమవరం ప్రముఖ మెడికల్ స్టోర్స్ యజమాని బద్రి రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యసేవలకు సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతిని లయన్స్‌క్లబ్ నిర్వాహకులు సత్కరించారు. శిబిరంలో 250 మందికి వైద్య సేవలు అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటరాజు, కార్యదర్శి, కోశాధికారి, సభ్యులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని కారు ధ్వంసం

పాలకోడేరు: భీమవరం నుంచి వేంద్ర వెళుతున్న లారీ పాలకోడేరు మెయిన్‌రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద ఆగి ఉన్న కారును శనివారం అర్ధరాత్రి ఢీకొంది. ఆ సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో కారుమాత్రం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

నేడు పీవీఎల్ ప్రచారం

ఉండి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు పాములపర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రాభివృద్ధికే మూడు రాజధానులు

భీమవరం: రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మూడు రాజధానుల నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో పొందుపర్చడం ఆయనకు ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపై ఉన్న లక్ష్యానికి నిదర్శనమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు స్పష్టం చేశారు. ఆదివారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ మూడు రాజధానుల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నారని, అన్నిహంగులున్న విశాఖపట్నం ప్రపంచంలో పేరెన్నికగన్న నగరంగా అభివృద్ధి చేయడానికి జగన్ ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. మూడు రాజధానులకు మాలమహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని మంగరాజు స్పష్టం చేశారు. దొంగల ముఠా కూటమితో ఓట్లు కోసం వస్తున్న చంద్రబాబు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సారు. ఎం నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు, జి విజయ్ కుమార్, వి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం.. గ్రామ స్వరాజ్యం



యండగండి సచివాలయం



విస్సాకోడేరు సచివాలయం

ఆకివీడు: గతంలో ప్రభుత్వ సేవల కోసం దూరానా ఉన్న మండల కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరుగుతూ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇది గమనించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ముంగిటకే పాలన అందించాలనే లక్ష్యంగా ప్రతిష్ఠాత్మకంగా సచివాలయ వ్యవస్థను అమలులోకి తీసుకువచ్చారు. దీంతో గ్రామాల్లో సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఉండి నియోజకవర్గంలో 72 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. పక్కా భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించారు. నియోజకవర్గంలో 49 సచివాలయాలకు పక్కా భవనాలు నిర్మాణం పూర్తి అయి గ్రామ పరిపాలన సచివాలయాల్లో జరుగుతుంది.

సచివాలయాల్లో 11 మంది సిబ్బంది

గ్రామ సచివాలయాల్ని ఏర్పాటు చేయడమే కాకుండా వాటిలో 11 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. గ్రేడ్-5 కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్, ఎడ్యుకేషన్, మహిళా పోలీస్, గ్రేడ్-2, వీఆర్వో, విలేజ్ సర్వేయిర్, డిజిటల్ అసిస్టెంట్, విలేజ్ అగ్రికల్చరల్, హార్టీకల్చర్, సెరికల్చర్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్, ఫిషరీస్ అసిస్టెంట్, ఇంజనీరింగ్, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి, ఎలక్ట్రికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ప్రొసెసింగ్ కార్యదర్శి, ఏఎన్ఎం తదితర ఉద్యోగులు 650 సేవల్ని అందజేస్తున్నారు.

సచివాలయ సేవలు

సచివాలయాల ద్వారా ప్రభుత్వం 650 సేవల్ని అందజేసే విధంగా కార్యాచరణ రూపొందించింది. కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బంది పనిచేయాల్సి ఉంది. జనన, మరణ ధ్రువపత్రాలు, వివాహ పత్రాలు, జీత భత్యాలు, వలంటీర్ల జీతభత్యాలు ఇచ్చే అధికారం కార్యదర్శులకు ఇచ్చారు. విలేజ్ సర్వేయిర్ ఇటీవల గ్రామ సర్వేలను పూర్తి చేశారు. జగనన్న భూహక్కు పత్రాల్ని అందజేశారు. సరిహద్దుల ప్రధాన బ్యాధత సర్వేయిర్లదే. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సర్వే చేయాల్సిన బాధ్యత ఏఎన్ఎంలకు ఉంది. గ్రామంలో శాంతి భద్రతలపై మహిళా పోలీస్ ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఎస్సైకి, కార్యదర్శికి అందజేయాలి. గ్రామాల్లో తగాదాల్ని ఎంపీడీఓ, తహసీల్దార్‌కు కార్యదర్శులు అందజేయాల్సి ఉంది.

కోవిడ్‌లో విశేష సేవలు

విపత్తులు, కోవిడ్ వంటి సమయాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు విశేష సేవలందించారు. ప్రాణాల్ని లెక్కచేయకుండా సేవలందించిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇటీవల వార్డు, సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేయడంతో సచివాలయ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.



సీసలి సచివాలయం



అయిభీమవరం సచివాలయం



చిలుకూరు సచివాలయం



సిద్ధాపురం సచివాలయం

ప్రభువు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



రూపాంతర దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్ని విశ్వాసులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని ఆదివారం పలు చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా మన్నా చర్చ్, సెయింట్ పాల్స్ చర్చి, లూథరన్ చర్చ్, అన్నయ్య గారి చర్చిల్లో ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువు ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలన్నారు. సమాజంలో శాంతి కోసం, ప్రజలందరూ బాగుండాలని పాస్టర్లు, విశ్వాసులు ప్రభును ప్రార్థించడం చాలా గొప్ప దైవ కార్యక్రమం అని అన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో తరుచు తాను పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, గంటా సుందర్ కుమార్, తూళ్లూరి చంటి, గుడపాటి శాంతరావు, చిగురుపాటి రాజు, పోతుల జక్రి, కోనాల బన్ను, శాంతకుమార్, విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఓటెయ్యండి

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



రాయలం గ్రామంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: వచ్చే మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి ఓటేయ్యాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. భీమవరం మండలంలోని రాయలం గ్రామంలో ఆదివారం రాత్రి సిద్ధం ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ధర్మం, అధర్మం మధ్య జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడానికి రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు వస్తున్నాయని అన్నారు. 2014లో ఇదే కూటమి 650 కి పైగానే హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఒక్క హామీని కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. తాను చేసిన అభివృద్ధిని ప్రజలు దృష్టిలో పెట్టుకుని ఈ ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, చినిమిల్లి నాగన్న, కోమటి రాంబాబు, అడబాల అర్జునరావు, పంచదార శ్రీను, చెల్లబోయిన బుజ్జి, తోట నాగు, సర్పంచ్, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున్న పాల్గొన్నారు.

జగన్ పాలనలో బీసీలకు పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న పీవీఎల్, పక్కన నియోజకవర్గ పరిశీలకురాలు శ్రీలక్ష్మి, పార్టీ నేతలు

- ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్
- యాదవుల ఆత్మీయ సమావేశం

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బీసీలకు పెద్దపీట వేశారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం సీసలి గ్రామంలోని గ్రీన్‌వ్యూ హోటల్లో ఆదివారం నియోజకవర్గ స్థాయి యాదవుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పీవీఎల్‌తోపాటు నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి పాల్గొని మాట్లాడారు. పీవీఎల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీలకు ప్రత్యేక స్థానం ఇచ్చామని చెప్పారు. సొసైటీలలో, ఏఎంసీలలో ప్రత్యేకస్థానం కల్పించి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్టు గుర్తు చేశారు. తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ అండగా నిలబడతానని పీవీఎల్ హామీ ఇచ్చారు. అదే టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజును గెలిపిస్తే ప్రజలకు ఏకష్టం వచ్చినా ఢిల్లీ వెళ్లి చెప్పుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని పీవీఎల్ కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాక వెంకగళరావు, సంఘ జిల్లా ఇన్‌చార్జిలు బీవీ రావు, రాజబాబు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నే నాగరాజు, మాజీ ఎంపీపీ కందుల మల్లిఖార్జునరావు, మాజీ జెడ్పీటీసీ మన్నే లలితా దేవి, డొక్కు సోమేశ్వరరావు, మన్నే శ్రీనివాస్, తానింకి నాగరాజు, మన్నే పోతురాజు, గూడూరి జగదీష్, నియోజకవర్గ యాదవసంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగన్‌కు బీసీలు అండగా నిలవాలి

బీసీలను రాజకీయంగా, సామాజికంగా నిలబెట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఫోన్ ద్వారా తన సందేశాన్ని అందించారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్‌లు, సొసైటీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఏఎంసీ చైర్మన్ పదవులు కల్పించారని, యాదవులకు రాజ్యసభ సీటిచ్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని అని అన్నారు. మనల్ని ఇంతగా గౌరవించిన వైఎస్ జగన్‌కు మన అండదండలు అందించాలని అన్నారు. చంద్రబాబు ఒక్క బీసీకి కూడా రాజ్యసభ సీటు ఇవ్వలేదని అన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కారుమూరి పిలుపునిచ్చారు.

భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



కోపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పీవీఎల్ సోదరుడు గోపాలకృష్ణంరాజు

కాళ్ల: ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పీవీఎల్ సోదరుడు పీ గోపాలకృష్ణంరాజు అన్నారు. ఆదివారం మండలంలోని కోపల్లెలో ఎంపీపీ పెన్మెత్స విశ్వనాథరాజు, వేగేశ్న రవిరాజు ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి పేదల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి అందరూ చేయిచేయి కలిపి కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి అద్భుత పథకాలను ప్రవేశపెట్టి పేదవాడి విద్యకు పెదపీట వేశారని అన్నారు. డ్వాక్రా మహిళలు, రైతులకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అండగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి మన పీవీఎల్ నరసింహరాజు అని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లేవారిని నమ్మితే ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఎంపీపీ విశ్వనాథరాజు, రవిరాజు మాట్లాడుతూ కోపల్లెలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు, సీసీరోడ్లు వేయించి గ్రామాభివృద్ధికి పాటుపడిన వ్యక్తి పీవీఎల్ నరసింహరాజు అని, అందుకే ఆయన్ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దంతులూరి కోటేశ్వరరాజు, మాజీ సర్పంచ్ ధనాజీ, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే.. జలగలా మీ రక్తాన్ని పీల్చేస్తారు



సిద్ధాపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న పళ్ళెం అరుణకుమారి, పార్టీ నేతలు



కాళింగగూడెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆకివీడు: చంద్రబాబు హామీలను నమ్మి ఓట్లేసి అధికారం అప్పగిస్తే కొల్లేరు సరస్సులోని జలగలా మీ రక్తాన్ని పీల్చేస్తారని, సంక్షేమ, అభివృద్ధి పథకాల్ని తుంగలో తొక్కేస్తారని మహిళా సమాఖ్య రాష్ట్ర డైరెక్టర్, జిల్లా అధ్యక్షురాలు పళ్ళెం అరుణకుమారి హెచ్చరించారు. మండలంలోని కొల్లేరు తీరంలోని సిద్ధాపురం, కాళింగగూడెం గ్రామంలో ఆదివారం అరుణకుమారి వైఎస్సార్ సీపీ నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాపురంలో ఆమె మాట్లాడుతూ టీడీపీ పాలనలో దివంగత నేత వైఎస్సార్ అమలుజేసిన ఆరోగ్యశ్రీ, 108,1 04 వంటి వైద్య ఆరోగ్య సేవల్ని నిర్వీర్యం చేచయడంతో అనేక మంది తీవ్ర ఇబ్బంది పడటమే కాకుండా ప్రాణాల్ని పోగొట్టుకున్న సంఘటనలున్నాయన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు ఇబ్బందులు పడిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలని ఆమె అన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్‌గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం కాళింగగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని వివరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ చిగురుపాటి చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు, బుజ్జిరాజు, నున్న గణపతి, గురువెల్లి రఘుప్రసాద్, హనుమంతు మధు, రాజీనామా చేసిన వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నతమైన గౌరవం



సీఆర్ఎస్ చర్చిలో కొయ్యే మోషేన్‌రాజును సత్కరిస్తున్న దృశ్యం

ఆకివీడు: ప్రతి వ్యక్తికీ ఉన్నతమైన గౌరవం విద్యతోనే లభిస్తుందని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు చెప్పారు. చెరుకుమిల్లి గ్రామంలోని సీఆర్ఎస్ చర్చిలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చర్చి పెద్దలు, గ్రామ పెద్దలు, సర్పంచ్‌లు మోషేన్‌రాజును గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన తాను అంచెలంచెలుగా రాజకీయంలో ఎదిగానన్నారు. భగవంతుడి ఆశీస్సులు, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. ప్రతి కుటుంబంలోని పిల్లల్ని చదివించాలని, చదువుతోనే గౌరవం లభిస్తుందన్నారు. చదువుకు నేటి ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతిస్తున్నాయని, ప్రతి పిల్లవాడూ పాఠశాలకు వెళ్లే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. రూపాయి ఖర్చులేకుండా ఉన్నత విద్య వరకూ తమ బిడ్డల్ని చదివించుకుని ఉన్నత స్థానంలో నిలిచేలా కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి కౌన్సిల్ సభ్యులు ఎరిచర్ల సాంబర్లిన్, సర్పంచ్‌లు నందమూరి ప్రకాశం, గాలి సామ్రాజ్యం, కౌన్సిలర్ వంగా జ్యోత్స్న, మాజీ ఉప సర్పంచ్ ఎరిచర్ల గ్లాడ్‌సన్, సాల్మన్‌రాజు, సంఘ పెద్దలు గండి రాజు, తొక్కిడిబీపీ సామేలు, బూరగ కిషోర్, ఎరిచర్ల దానియేలు, చిన్న యేసు, పాస్టర్ జయపూర్ణ, జానీ, ప్రసన్నరాజు, మోషేన్, స్త్రీల సమాజం సభ్యులు బొందా సునీత, యాళ్ల మరియమ్మ, బూరగ లక్ష్మీకాంతం, ఎరిచర్ల మార్తమ్మ, సంఘస్తులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ కృషి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసరావు, పార్టీ శ్రేణులు

వీరవాసరం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గవరపాలెం, కొణితివాడ, ఉత్తరపాలెం, నేలపోగుల గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేయడం జరిగిందన్నారు. కూటమి పార్టీలతో పాటు మరో 30 పార్టీలు కలిసినా వైఎస్సార్ సీపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోలేరన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తుతం అందజేస్తున్న పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తానని చెప్పడంతో ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయడానికి ఎదురుచూస్తున్నారని చెప్పారు. గ్రామ గ్రామాన ప్రజలంతా శ్రీనివాస్‌కి మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలికారు. భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీతో ప్రచారం పెద్ద ఎత్తున కొనసాగింది. ప్రచార కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, నాయకులు గూడూరి ఓంకారం, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, వేగేశ్న వర్మరాజు, కోడె అప్పారావు, బీశెట్టి కోటేశ్వరరావు, వేగేశ్న భాను వర్మ, కోడె వరలక్ష్మి, గెద్దం భాస్కరరావు, నాగరాజు వెంకట గోపాలకృష్ణంరాజు, నాగరాజు పద్మకళ, పెంటకోటి సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.